## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి




తరువాయి 5లో


# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట


శుక్రవారం | 05 ఏప్రిల్, 2024 | పేజీలు : 05


## అనుదిన వేధింపులపై పోలీసుల విచారణ ముమ్మరం

### పోలీసుల అదుపులో వసూల్ రాజాలు

### బాధితుల ఫిర్యాదుతో వెలుగులోకి వస్తున్న విస్తుపోయే నిజాలు

**ప్రజాపక్షం/రాయపర్తి :** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఫోర్త్ ఎస్టేట్ గా అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య వారధిగా ఉండాల్సిన జర్నలిజం, పత్రికా స్వేచ్ఛలు కొంతమంది కేటుగాళ్ల వ్యవహార శైలి కారణంగా రోజు రోజుకు అబాసుపాలవుతున్నది. ఎటువంటి అర్హతలు లేకున్నా కొంత మంది వ్యక్తులు జర్నలిస్టుల ముసుగులో సాగిస్తున్న వసూళ్ల వ్యవహారం తాజాగా రాయపర్తి మండలంలో పోలీస్ స్టేషన్ కు చేరడం కలకలం రేపుతున్నది. రాయపర్తి మండలంలోని 39 గ్రామాలలో విధులు నిర్వర్తిస్తున్న అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులను సమయపాలన పేరుతో కొందరు వసూల్ రాజాలు తాము అనుదిన విలేకరులమంటూ చేస్తున్న వేధింపులకు తాళలేక బాధితులు పోలీసులను ఆశ్రయించిన సంఘటన గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే, మండలంలోని కొలనుపల్లి మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల బృందం ఈనెల 01న పాఠశాల విధులకు 15 నిమిషాలు ఆలస్యంగా హాజరైనట్లు సమాచారం. ఇదే అదునుగా భావించిన మండలానికి చెందిన ఓ ఇద్దరు వ్యక్తులు పాఠశాలకు చేరుకొని సదరు ఉపాధ్యాయ బృందంతో తాము విలేకరులమని చెబుతూ విధులకు సమయపాలన పాటించకుండా ఎలా హాజరవుతారు అంటూ వాగ్వివాదానికి దిగినట్లు తెలిసింది. అంతేగాక ఉపాధ్యాయ బృందంపై నానా దుర్భాషలాడుతూ మహిళా ఉపాధ్యాయురాలి విధులకు ఆటంకం కల్పించడంతో సదరు ఉపాధ్యాయులు డయల్ హండ్రెడ్ కు ఫోన్ చేసి సమాచారం అందజేయడంతో పాటు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కు చేరుకొని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు సమాచారం. బాధిత ఉపాధ్యాయుల ఫిర్యాదుతో మండలంలో ఉద్యోగులను అనుదిన ం వేధింపులకు గురిచేస్తున్న స్వయం ప్రకటిత విలేకరుల వ్యవహార శైలి పై స్థానిక ఎస్సై వడ్డే సందీప్ కుమార్ సమగ్ర విచారణ జరుగుతుండడంతో విస్తు పోయే విధంగా వసూళ్ల పర్వం కు సంబంధించిన సంఘటనలు, ఆధారాలు వెలుగులోకి వస్తున్నట్లు తెలుస్తున్నది. దీంతో సదరు వసూల్ రాజాలను పోలీస్ స్టేషన్కు పిలిపించుకొని విచారణ జరుపుతున్నట్లు తెలిసింది. ఈ విషయమై స్థానిక ఎస్సై వడ్డే సందీప్ కుమార్ ను వివరణ కోరగా బాధితుల ఫిర్యాదుతో వసూల్ రాజాల వ్యవహార శైలిపై సమగ్రంగా విచారణ జరుపుతున్నామని, అధికారుల ఆదేశాల మేరకు చర్యలు ఉంటాయని వివరించారు.





## సిఎం రేవంత్ ను కలిసిన మాజీ ఎంపిపి మోహన్



6 లో

## స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** బీఆర్ఎస్ పార్టీ నుంచి సీనియర్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరుతున్నారు. గురువారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం నుంచి భారత రాష్ట్ర సమితికి చెందిన సుమారు వెయ్యి మంది ప్రజాప్రతినిధులు రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పుకున్నారు. నియోజకవర్గంలోని నలుగురు జెడ్పీటీసీలైన లింగాలఘన్‌పూర్ జెడ్పీటీసీ వంశీచందర్‌రెడ్డి, రఘునాథపల్లి జెడ్పీటీసీ బొల్లం అజయ్, జఫర్‌ఘడ్ జెడ్పీటీసీ బేబి శ్రీనివాస్, ధర్మసాగర్ జెడ్పీటీసీ పిట్టల శ్రీలత సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదే విధంగా వేలేరు ఎంపీపీ సమ్మిరెడ్డి, చిల్పూరు ఎంపీపీ సరిత బాలరాజు, ఘన్‌పూర్ ఎంపీపీ రేఖా గట్టయ్య, జఫర్‌ఘడ్ ఎంపీపీ సుదర్శన్‌లు పార్టీలో చేరారు. పీఏసీఎస్ చైర్మన్‌లు, వైస్ ఎంపీపీలతో పాటు అనేకమంది ఎంపీటీసీలు, సర్పంచ్‌లు కడియం శ్రీహరి నాయకత్వంలో డాక్టర్ కడియం కావ్య అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ 70శాతం బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో నాపై విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి సీతక్క



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** ములుగు మండలంలోని పత్తిపెల్లి గ్రామానికి చెందిన దాసరి కట్టయ్య శ్రీపాద బ్రహ్మచారి సతీమణి, బుర్ర ఐలయ్యగౌడ్‌లు ఇటీవల మరణించగా వారి కుటుంబాలను, వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన ఎంబటి రవి కుమారుడు ముదరకోళ్ల రాజేష్‌లు ఇటీవల మరణించగా వారి కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క పరామర్శించారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే మద్దతు ధర

**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** యాసంగి వరి ధాన్యాన్ని గ్రామాలలోని కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి కనీస మద్దతు ధర పొందాలని, మధ్యవర్తులు, దళారులకు విక్రయించి ఆర్థికంగా నష్టపోవద్దని జిల్లా వ్యవసాయాధికారి, మండల ప్రత్యేకాధికారి వినోద్‌కుమార్, మండల తహశీల్దార్ విశాలాక్షి రైతులకు సూచించారు. గురువారం మండలంలోని పోచన్నపేట, నారాయణపురం, బచ్చన్నపేట, బసిరెడ్డిపల్లి గ్రామాలలోని ఐకేపీ ఆధ్వర్యంలోఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను కొనుగోలు మహిళా కమిటీలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కనీస మద్దతు ధరకంటే తక్కువకు రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేస్తే దళారులు, వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సాధారణ వరి ధాన్యానికి రూ.2,183, ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2,203గా కనీస మద్దతు ధరలను నిర్ణయించినట్లు తెలిపారు. ఎప్పటికపుడు కాంటాలు పెట్టి ధాన్యం వేగవంతంగా కొనుగోలు సేకరణ జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం నాగేశ్వర రావు, సీసీ తిరుమల, ఏఈఓ హారిక, పంచాయితి కార్యదర్శి వెంకటేశ్వర్లు, పోచన్నపేట కొనుగోలు కమిటి మహిళలు వివోఏ సద్ది లలిత, పంచాల రమ, వస్పరి శ్రీలత, మడిపల్లి బాలమణి, జూకంటి లావణ్య, తదితరులు పాల్గొన్నారు. ఐకేపీ ఆధ్వర్యంలో బచ్చన్నపేటలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయాధికారి, మండల ప్రత్యేక అధికారి వినోద్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీసీ విజయలక్ష్మి, లలిత, ఉమా, యాదిలక్ష్మి, రైతులు, బసిరెడ్డిపల్లిలో కార్యదర్శి నర్సింహాచారి, సీసీ సత్యనారాయణ, కొనుగోలు కమిటీ మహిళలు గార్లపాటి భాగ్యలక్ష్మి, ఎద్దు లలిత, చెప్పాల భూలక్ష్మి, పోచమ్మ, లక్ష్మి, మాధవి పాల్గొన్నారు.



## తుక్కుగూడ భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ఏప్రిల్ 6న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే చలో తుక్కుగూడ జన జాతర బహిరంగ సభ కు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాశ్ రెడ్డి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొననున్నట్లు తెలిపారు. లోక్ సభ ఎన్నికలలో దేశ మంతా అమలు పరిచే కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో విడుదల భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఈ బహిరంగ సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రకాశ్ రెడ్డి కార్యకర్తలను కోరారు.

## పెట్రోల్ బంక్ కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి



**ప్రజాపక్షం/భూపాలపల్లిటౌన్ :** జిల్లావ్యాప్తంగా పెట్రోల్ బంకులలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని పెట్రోల్ బంకు యూనియన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆధ్వర్యంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ (ఏఎల్‌ఓ) ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు ఆకు దారి రమేష్ మాట్లాడుతూ కార్మిక శాఖ కనీస వేతనాల సవరణ కోసం, 2024 జనవరి 29న పిలిమినరీ నోటిఫికేషన్ విడుదల చేసిందని, మరుసటి రోజు జనవరి 30న గెజిట్ ముద్రించి అందులో జీవో నెంబర్ ఆర్‌టి నంబర్ 53, జనవరి 29 నందు పేర్కొన్న కనీస వేతనాలను సవరించాలని విజ్ఞప్తి చేశారు. 1948 కనీస వేతనాల చట్టం ప్రకారం వేతనాలు పెరిగిన ధరల కనుగుణంగా నిర్ణయించలేదని, కార్మికులు యొక్క కుటుంబాలు మూడు వినియోగ యూనిట్స్ కు అయ్యే ఖర్చులకు ఏమాత్రం సరిపోవుట లేదని అన్నారు. 15 ఐఎల్‌సి తీర్మానం ఆక్వాయిడ్ ఫార్ములా 1992 సుప్రీం కోర్టు తీర్పు ఆధారంగా లెక్కించాలని, కావున పెరిగిన ధరల ఆధారంగా కనీస మూల వేతనం పంపు అటెండర్, డిజిల్ ఫిల్టర్, వాచ్మెన్, హెల్పర్, క్లీనర్, సెక్యూరిటీ, సేల్స్ మెన్, సర్వీసింగ్ మెన్, కంప్యూటర్ ఆపరేటర్, అకౌంటెంట్, ఫోర్ మెన్, మేనేజర్లు వేతనాలు సవరించి వీడిఏ రేట్లు కూడా పెరిగిన వేతనానికి, 1768 వీడిఏ పాయింట్లతో భాగించి ఎంత వస్తుందో వేతనాన్ని నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తీగల రవి, అశోక్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నవ వధూవరులను ఆశీర్వదించిన సాంబశివరెడ్డి

**ప్రజాపక్షం/మంగపేట :** మండలంలోని అకినేపల్లి మల్లారం కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు కటుకూరి శేషయ్య కుమారుడు కటుకూరి సతీష్ ప్రత్యూష వివాహం గురువారం మండలంలోని బోరు నరసాపురం గ్రామంలో జరుగగా జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి హాజరై నవ వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాసిరెడ్డి, నాగిరెడ్డి, సమ్మిరెడ్డి, పందిరి మోహన్, పందిరి తిరుపతి, వెంకటరెడ్డి, కటుకూరి శేషయ్య, సాంబశివరావు, పద్మావతి, ఫర్టిలైజర్స్ ప్రొప్రైటర్ కోడం రాము, సహకార సంఘం మాజీ అధ్యక్షుడు వసంతరెడ్డి పాల్గొన్నారు.

## బుచ్చంపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/మంగపేట :** మంగపేట మండలం బుచ్చంపేట గ్రామంలో మంగపేట రైతు సేవ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ సిఈఒ ఎస్ జగన్నాధరావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించి వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు ప్రతి రైతు వరి దాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో విక్రహించాలని ప్రభుత్వం ఎ గ్రేడ్ రకం వడ్లు 2203 సి గ్రేడ్ రకం వడ్లు 2183 గా ప్రభుత్వం రైతులకు మద్దతు ధర నిర్ణయించిందని అన్నారు. రైతులు తమ దాన్యాన్ని ప్రభుత్వం జారీ చేయబడిన నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు బూర్గుల వెంకటమల్లు పూజారి, యాకాంతం పిట్టల సాంబయ్య, నక్క వెంకన్న, మేరుగు నాగభూషణం, సూరిబాబు, రమేష్, నాగుల సతీష్, గడ్డం సంతోష్ పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**ప్రజాపక్షం/నెక్కొండ :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుండి నేటి వరకు అభివృద్ధి చెందిన దానిలో కేంద్రం నుండి మోడీతోనే సాధ్యమయ్యిందని, నిరుపేదలకు ఉచితంగా బియ్యం ఇస్తుంది మోడీ ప్రభుత్వమేనని నెక్కొండ మండలంలో తొలిసారి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా వచ్చిన సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు సొంటిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో బిజెపి పార్టీ మానుకోట ఎంపి అభ్యర్థి అజ్మీర సీతారాంనాయక్ మాట్లాడుతూ కేంద్రం నుండి మూట లక్షలు తీసుకొని డబుల్‌బెడ్రూం ఇండ్లు ఇవ్వలేదని, ప్రొఫెసర్ సీతారాంనాయక్ అన్నారు. నేను గిరిజన బిడ్డను 1994లోనే పిహెచ్‌డి పూర్తి చేశానని, కాకతీయ యూనివర్సిటీలో పనిచేస్తున్న తరుణంలో తెలంగాణ ఉద్యమంలో ముందున్న అందుకే కెసిఆర్ నాకు ఎంపిగా సీటు ఇచ్చాడు కానీ నేను అతను చెప్పిన వినకుండా పార్లమెంట్‌లో 33 సార్లు పలు అంశాలపై మాట్లాడిన నియోజకవర్గ సమస్యలు కాకుండా రాష్ట్రంలోని పలు సమస్యలపై ఆనాటి కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడిన అందుకే మరల టికెట్ ఇవ్వలేదని, తెలంగాణ ఉద్యమకారులపై కాల్పులు జరిపించిన వ్యక్తికి టికెట్ ఇచ్చాడని అన్నారు. నాపై ఎలాంటి అవినీతి ఆరోపణలు లేవని, రానున్న ఎన్నికలలో నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కాసుల రత్నయ్య, మండల పార్టీ ఇన్‌చార్జి గడ్డం ఆంజనేయులు, గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి, అంబాల రాంగోపాల్, చెన్నారావుపేట మండల పార్టీ ఇన్‌చార్జి పింగిళి రామ్మోహన్‌రెడ్డి, పుల్లారావు, పులి ప్రసాద్, సందీప్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలి



**ప్రజాపక్షం/ గార్ల :** తెలంగాణ ప్రభుత్వం గత ఎన్నికలకు ముందు గ్రామీణ వైద్యులకు ఇచ్చిన హామీలను నరవేర్చాలని, ఆర్ఎంపి, పిఎంపిలకు శిక్షణ తరగతులను నిర్వహించి ధృవీకరణ పత్రాలు అందజేయాలని ఆర్ఎంపి,పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రవీంద్ర చారి కోరారు. మండలంలోని పర్రిగూడెం గ్రామంలోని శ్రీ వేట వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గోళ్ళ మాధవరావు అధ్యక్షతన గురువారం నిర్వహించిన సంఘం సమావేశంలో ముఖ్య అతిదిగా పాల్గొని ప్రసంగించారు. రాత్రనక పగలనక గ్రామీణ ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందిస్తున్న ఆర్,ఎంపి, పి.ఎంపి,లను ప్రభుత్వం గుర్తించి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని కోరారు. కరోణా సమయంలో బాదితులకు సేవలందించే క్రమంలో ప్రాణాలు కోల్పోయిన గ్రామీణ వైద్యల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఇల్లు లేని ఆర్.ఎంపి , పి.ఎంపి వైద్యులకు ఇంటి స్థలంతో పాటు 6 లక్షల రూపాలు అందిచాలన్నారు. ప్రతీ మండల కేంద్రంలో గ్రామీణ వైద్యుల అసోసియేషన్ భవనం నిర్మాణానికి నిదులు మంజూరు చేయాలని కోరారు. గ్రామీణ వైద్యులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని సూచించారు.అనంతరం గ్రామీణ వెల్ఫేర్ అసోసియేషన్ మండల నూతన అధ్యక్షుడు గా సురభి శేషగిరి గౌడ్ ను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన శేషగిరికి గ్రామీణ వైద్యులు అభినందనలు తెలిపారు ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ నజీర్ అహ్మద్ , జిల్లా మండల నాయకులు సిహెచ్ శ్రీను ,కె.కొండల్ రావు , ఎండి జిలాని , జితెందర్‌ఆగర్వాల్ ,రాజెందర్ ,మదార్,కూసుకుంట్ల ఉపెందర్ రెడ్డి , వీరభద్రం ,కృష్ణ ,శ్రీదర్ ,అశోక్ ,శ్రీను ,మదుబాబు, అనిల్ ,బాపనయ్య పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎంఎల్ఏ గండ్ర

**ప్రజాపక్షం/టేకుమట్ల :** కుందనపెల్లి గ్రామానికి చెందిన మండల సీనియార్ కాంగ్రెస్ నాయకులు ఆరెపెల్లి తిరుపతి కూతురు పూజిత హరిష్ ల వివాహానికి పంగిడిపల్లి గ్రామానికి చచెందిన మూడెత్తుల మహేందర్ కూతురు అక్షీత రాజ్‌కుమార్ ల వివాహ వేడుకల్లో పాల్గోని నూతన వధూవరులను ఆశీర్వదించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొటగిరి సతీష్ గౌడ్,,జిల్లా ప్రధానకార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణరెడ్డి,జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి,ఆడెపు సంపత్,దాసారపు సదానందం,గంధం సారయ్య,రామారావు,పోన్నమనేని ప్రవీణ్ రావు,సతీష్ రావు,మహేందర్ పాల్గోన్నారు.

## మండల కాంగ్రెస్‌పార్టీ మహిళ అధ్యక్షురాలిగా భాగ్యలక్ష్మి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటి, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం బచ్చన్నపేట మండల మహిళా కాంగ్రెస్‌పార్టి అధ్యక్షురాలుగా అవ్రాజ్ భాగ్యలక్ష్మి (లింగంపల్లి)ని నియామకం చేసినట్లు జిల్లా మహిళా కాంగ్రెస్‌పార్టి అధ్యక్షురాలు బి ఇందిర ఇక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన భాగ్యలక్ష్మి మట్లాడుతూ మహిళా కాంగ్రెస్‌పార్టిలో అధ్యక్షురాలుగా గుర్తింపు ఇచ్చిన కాంగ్రెస్‌పార్టి అధిష్టానం, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, జిల్లా కమిటి అధ్యక్షురాలు ఇందిర, జిల్లా, మండల నాయకులకు, గ్రామ కమిటీల మహిళలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టి అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి, నాయకులు అల్వాల ఎల్లయ్య, గాలికృష్ణ, క్రాంతి కుమార్, వెంకట్‌రెడి పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ నాయకులు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** మండలంలోని నాగిరెడ్డిపల్లి బీఆర్ఎస్ పార్టి గ్రామశాఖ అధ్యక్షుడు గొల్లపల్లి మల్లేష్, కొడవటూరు ఉపసర్పంచ్ మల్లం శ్రీశైలంలు ఆ పార్టీకి రాజీనామా చేసి జనగామ ఇంచార్జి, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆద్వర్యంలో కాంగ్రెస్‌పార్టిలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టి అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కో ఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు అల్వాల ఎల్లయ్య, ఈదులకంటి వెంకట్‌రెడ్డి, బందారం క్రాంతి కుమార్, కొడవటూరు గ్రామశాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న యువ నాయకుడు కుంజా సూర్య





**ప్రజాపక్షం/మంగపేట :** మంగపేట మండలం బ్రాహ్మణపెల్లి లో ప్రభుత్వ ఉపాద్యాయుని కుమారుని పెళ్ళికి హాజరై తిరిగి వస్తన్న రాష్ట్ర యువ నాయకులు మహబూబాబాద్ పార్లమెంట్ యూత్ ఇంచార్జ్ కుంజా సూర్య మల్లూరు శ్రీలక్మి నరసింహ స్వామి గుట్ట మీదా వివాహ కార్యక్రమానికి హాజరై తిరుగు ప్రయాణంలో రోడ్డు మీద ఒక బైక్ యాక్సిడెంట్ కాగా ప్రమాదంలో గాయపడిన వారిని వెంటనే స్పందించి మానవ సేవే మాధవ సేవ అనే మంచి మనస్సున్న కుంజా సూర్య తన వాహనంలోఎక్కించుకొని క్షత గాత్రులను మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చి దగ్గర ఉండి ట్రీట్ మెంట్ చేపిచ్చి మంచి మనసున్న వ్యక్తిగా మానవత్వం చాటుకున్నాడు. ఈ సంఘటన తో మండలంలో ప్రజలు తల్లిని (సీతక్క) మించిన తనయుడు అని ప్రజల చేత ప్రశంసలు పొందాడు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జెడ్‌పి ఫ్లోర్‌లీడర్

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ ముఖ్య నాయకులు పసునూని వెంకటేశ్వర్లు కళ్యాణి దంపతుల కుమార్తె సుస్మిత శ్రీమాన్ వివాహ్ వేడుకలకు నర్సంపేట జడ్పి ఫ్లోర్ లీడర్ పెద్ద స్వప్న గురువారం ముఖ్య అతిధిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆమె వెంట ఖానాపురం ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి, వెంకట నర్సయ్య, పార్టీ నాయకులు మౌలానా, గుగులోతు బాలునాయక్, తదితరులు పాల్గొన్నారు.

# జగదేవ్‌పూర్‌లో బిఆర్ఎస్‌కు బిగ్ షాక్...
## కారు దిగిన ఎంపిపి, మాజీ సర్పంచ్

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్ :** జగదేవ్‌పూర్‌లో బిఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది. పార్టీ నుండి వలసలు ప్రారంభమయ్యాయి. జిల్లాలో బిఆర్ఎస్‌కు గట్టి పట్టున్న జగదేవ్‌పూర్ మండలం నుండి పార్టీపై విరక్తితో ఒక్కొక్కరు కారు దిగుతుండటంతో నాయకులను నమ్ముకొని ఉన్న కార్యకర్తలలో ఆందోళన మొదలైంది. గత ఐదు సంవత్సరాలుగా పార్టీలో కిలక పదవులు అనుభవించిన నాయకులు ఇప్పుడు పార్టీ మారడంతో కార్యకర్తలు ఒకింత ఆగ్రహం వ్యక్త చేస్తున్న,మరొ పక్క వారికి పార్టీలో సరైన గౌరవం దక్కలేదన్న నేపంతో వారు పార్టీ మారినట్లుగా చెప్పుకుంటున్నారు. ఈ క్రమంలో జగదేవ్‌పూర్ ఎంపిపి అధ్యక్షులు మెరుగు బాలేషం గౌడ్‌తో పాటు మాజీ సర్పంచ్ కొంపల్లి కరుణాకర్‌లు గజ్వేల్ మాజీ ఎంఎల్ఎ, సిద్ధిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి అధ్యక్షతన గురువారం సిఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో పార్టీలో చేరిన ఇద్దరికి సిఎం పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సదారంగా ఆహ్వానించారు. ఇటీవలనే కొంత మంది తాజ మాజీ సర్పచ్‌లు బిఆర్ఎస్‌ను వదిలి కాంగ్రెస్ పార్టీలో చెరగా, మండలం నుండి మరి కొంత మంది మాజీ సర్పంచ్‌లు, ఎంపిటీసిలు, మార్కెట్ కమిటీ సభ్యులు, నాయకులు భారీ సంఖ్యలో కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, పిఏసిఎస్ మాజీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, బంగారురెడ్డి పాల్గొన్నారు.



## కడియం ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** స్టేషన్‌ఘనపూర్ ఎంఎల్ఎ కడియం శ్రీహరి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో స్టేషన్‌ఘనపూర్‌కు చెందిన అనేక మంది కాంగ్రెస్‌లో చేరారు. గురువారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి నివాసంలో ఈ చేరికలు జరిగాయి. లింగాలఘనపురం జడ్‌పిటిసి గుడి వంశీదర్‌రెడ్డి, రఘునాథల్లి జడ్‌పిటిసి బొల్లం అజయ్, జఫర్‌గడ్ జడ్‌పిటిసి బేబి శ్రీనివాస్, ధర్మసాగర్ జడ్‌పిటిసి పిట్టల శ్రీలత సత్యనారాయణ, తో పాటు వేలేరు ఎంపిపపి సమ్మిరెడ్డి, చిల్పూర్ ఎంపిపి సరితా ఆలరాజు, స్టేషన్‌ఘనపూర్ ఎంపిపి రేఖా గట్టయ్య, జఫర్‌గడ్ ఎంపిపిప సుదర్శన్, పిఎసిఎస్ ఛైర్మన్లు మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్లు కాంగ్రెస్‌లో చేరారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్‌కు చెందిన సారెకొక్కు అశోక్(32) పీజీ పూర్తిచేసి ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్నాడు. ఈ క్రమంలో సివిల్ విభాగంలో డ్రైవర్ పోస్టు కోసం దరఖాస్తు చేసి కోచింగ్ తీసుకుని పరీక్ష రాశాడు. ఇటీవల వెలువడిన ఫలితాల్లో స్వల్ప తేడాతో ఉద్యోగం కోల్పోవడంతో మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకొని మృతిచెందగా మృతదేహానికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## వరంగల్ పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జ్‌లు వీరే

**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి :** వరంగల్, మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జ్‌లను సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ప్రకటించారు. అసెంబ్లీ కోఆర్డినేటర్లుగా పాలేరు నియోజకవర్గానికి ఈవి.శ్రీనివాసరావు, వరంగల్ పశ్చిమకు ఆరోహి సంగీత, వరంగల్ తూర్పు గాలి కమలాకర్‌రెడ్డి, వర్ధన్నపేటకు కుందూరు వెంకట్‌రెడ్డి, భూపాలపల్లికి మార్కం విజయ్‌కుమార్, ములుగుకు సూచన రవళిరెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్‌కు పింగిళి వెంకట్రామిరెడ్డి, నర్సంపేటకు డాక్టర్ పులి అనిల్ కుమార్, పరకాల బి.అశోక్‌రెడ్డిల అసెంబ్లీ సెగ్మెంట్ కో ఆర్డినేటర్లుగా నియమించిట్లు తెలిపారు.

## తుక్కుగూడ సభకు తరలిరండి



**ప్రజాపక్షం/కొహెడ :** ఈనెల ఆరవ తేదిన పది లక్షల మందితో తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని కొహెడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మంద ధర్మయ్య అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక సభ ఎన్నికలకు తెలంగాణ గడ్డ మీద నుంచే ప్రచార శంఖం పూరించాలని కాంగ్రెస్ భావిస్తోందన్నారు.ఇటీవల తెలంగాణ శాసనసభ ఎన్నికలకు సమరభేరి మోగించిన తుక్కు గూడ వేదిక కలిసివచ్చిందనే సెంటిమెంట్తో ఈనెల 6న జన జాతర సభ నిర్వహిస్తున్నారని, సభలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీ జాతీయ మేనిఫెస్టోను విడుదల చేయాలని నిర్ణయించారని దాదాపు పది లక్షల మంది జనం హాజరవుతారని కాంగ్రెస్ పార్టీ అంచనా వేస్తోందన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/రఘునాథపల్లి :** ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశిల్దార్ పురం యుగేందర్ అన్నారు. గురువారం మండలంలోని రఘునాథపల్లి, గోవర్ధనగిరి, వెల్ది, బాణాజిపేట, కోడూరు, అశ్వరావుపల్లి, ఫతేషాపూర్, కూర్చపల్లి, మండల గూడెం, యాపాలగడ్డ తండాలలో ఐకేపీ యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహశిల్దార్ పురం యుగేందర్, ఐకేపీ ఏపీఎం కందారి సారయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశిల్దార్ మాట్లాడుతూ మండలంలో 18 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. రైతులు వరి ధాన్యాన్ని 17శాతం తేమ ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2,203కాగా, కామన్ గ్రేడ్ ధాన్యానికి రూ. 2,183గా నిర్ణయించిందన్నారు. కావున రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సీసీలు రీనావతి, సంపత్, భాగ్యలక్ష్మి, ఎల్లస్వామి, సరోజన, ఉమాదేవి, ఐకేపీ మహిళా సంఘం అధ్యక్షురాలు రాధిక, ఇందిర, ఏఈవో వినోద్, వివోలు రమ, పుష్ప, భాగ్యలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఏ రేవూరి సమక్షంలో పలువురు కాంగ్రెస్‌లో చేరిక



**ప్రజాపక్షం/గీసుకొండ :** గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ అధ్యక్షుడు దుపాకి సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో కీర్తినగర్‌కు చెందిన పోతునూరి మౌనిక, సుమారు 50 మందికి పైగా మహిళలు, మండలంలోని హర్జ్యతండా మాజీ సర్పంచ్ అంగోతు కవిత, మండలాధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ.. బీఎస్పీ పార్టీకి చెందిన పరకాల అసెంబ్లీ మహిళా కన్వీనర్ పోతునూరి మౌనిక ఆధ్వర్యంలో 16వ డివిజన్‌కు సంబంధించిన మహిళలు, అంగోతు కవిత కాంగ్రెస్‌లో చేరటం చాలా సంతోషకరమన్నారు. కాంగ్రెస్‌లో మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. నాలుగు నెలల వ్యవధిలో పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, మహిళలు చేరడం సంతోషం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఒంటెద్దు పోకడలు నచ్చకనే కాంగ్రెస్‌లో చేరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భీమగాని సౌజన్య, ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రొఫెసర్ గాదె దయాకర్, అధికార ప్రతినిధి కొమరారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కొండేటి కొమురారెడ్డి, హుజుర్‌పాషా, సుధాకర్, సారయ్య, రుద్ర ప్రసాద్, కృష్ణంరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నదాతల సమస్యలను పట్టించుకోండి



**ప్రజాపక్షం/కొహెడ :** సిద్దిపేట జిల్లా కొహెడ మండలంలోని బీజేపీ మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం అన్నదాతల సమస్యలను పట్టించుకోవాలని రైతు సమస్యలపై దీక్ష ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపీ బండి సంజయ్ ఆదేశాల మేరకు అన్ని మండల కేంద్రాల్లో రైతు సమస్యలపై దీక్ష చేపట్టామన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వంద రోజులో రైతులకు, కౌలు రైతులకు ఎకరాకు 15వేలు,ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, భూమిలేని వ్యవసాయ కూలీలకు 12వేలు, పంట కొనుగోలులో క్వింటాలుకు 500 బోనస్, రెండు లక్షల రుణమాఫీ వంటి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు.తాలు తేమ తరుగు పేరుతో క్వింటాలుకు నాలుగు నుండి ఆరు కిలోలు రైతులు నష్టపోతున్నారన్నారు.మిల్లర్లతో సంబంధం లేకుండా వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేస్తామన్న మాటను అమలు చేయాలన్నారు.పంట నష్టపోయిన వారికి నష్ట పరిహారం ఇవ్వాలని,ఉపాధిహామి పథకాన్ని వ్యవసాయ పంటలకు అనుసంధానం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో పిల్లి నర్సయ్య, జాలిగం రమేష్, మ్యాకాల రజినీకాంత్, గుగ్గిళ్ల శ్రీనివాస్, బండ జగన్, రాంచంద్రరెడ్డి, సత్యానారాయణ, గాజుల వేంకటేశ్వర్లు, సాగర్, పొన్నాల సాగర్, మధుసూదన్, రాజయ్య, శ్రీనివాస్, సుధాకర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జన జాతర బహిరంగ సభను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** ఈ నెల ఆరవ తేదీన రంగా రెడ్డి జిల్లా తుక్కు గూడలో కాంగ్రేస్ పార్టీ నిర్వహించ తలపెట్టిన జన జాతరకు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని బ్లాక్ కాంగ్రేస్ అధికార ప్రతినిధి భాస్కర వెంకటరమణ గురువారం ప్రకటనలో కోరారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే జనజతరకు జాతీయ నాయకులు ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,కాంగ్రేస్ పార్టీ అగ్ర నేతలు రాహుల్ గాంధీ,ప్రియాంకా గాంధీ,నాయకులు పాల్గొననున్నారని తెలిపారు.రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీధర్ బాబు రూపొందించిన తెలంగాణ రాష్ట్రానికి సంబందించిన మెనిఫెస్టోను విశ్కరించన్నుట్లు తెలిపారు.బాల్క్ కాంగ్రేస్ పరిధికి సంబందించిన నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,అన్ని విభాగాల నాయకులు,శ్రీధర్ బాబు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నాలని కోరారు.

## ఐకేపీ ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/పాలకుర్తి :** మండలంలోని దుబ్బ తండా (ఎస్పీ) గ్రామపంచాయితి పరిధిలోని కేవుల తండా వద్ద ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం డీర్డీఏ పీడీ మొగులప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి ధాన్యం తాలు తేమలేకుండా తీసుకొచ్చి ప్రభత్వం ఇచ్చే మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జన జాతరను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** ఈనెల 6న రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో జన జాతర పేరుతో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మేధావులు, ప్రజలు, విద్యార్థులు, సబ్బండ వర్గాలు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల యువజన నాయకుడు జట్టి యుగంధర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ జన జాతర భారీ బహిరంగ సభలో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల ఉంటుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ జెండా ఎగిరినట్లుగా దేశమంతటా ఎగరాలనే నినాదంతో నినాదంతో మన నాయకుడు రాహుల్‌గాంధీని ప్రధానిగా చూడాలనే ఆకాంక్షతో తెలంగాణ జన జాతర సభను విజయవంతం చేయాలన్నారు.

# ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**ప్రజాపక్షం/నర్సాపూర్ :** పోలింగ్ కేంద్రంలో ఓటరు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకునేట్లు చూడాల్సిన బాధ్యత ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం నర్సాపూర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పార్లమెంటు ఎన్నికలు నిర్వహణలో పిఓ, ఎపిఓ విధులు నిర్వహించు సిబ్బందికి నిర్వహిస్తున్న .శిక్షణ తరగతులను జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై పిఓ, ఏపీవోలు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోలింగ్ ప్రక్రియ నిర్వహణలో భారత ఎన్నికల సంఘ నిబంధనలు ప్రకారం ఎలాంటి ఉల్లంఘనలు లేకుండా ఖచ్చితంగా మార్గదర్శకాలను పాటించాలన్నారు. పోలింగ్ ప్రక్రియలో ఈవిఎం, వివిపాట్ వినియోగం, సీల్ వేయటం, ప్రత్యేక ట్యాగ్, పోలింగ్ కేంద్రంలో ఉపయోగించే అన్ని రకాల స్టాట్యూటరీ, నాన్ స్టాట్యూటరీ ఫారాల గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలని ఆయన పేర్కొన్నారు. పోలింగ్ ప్రారంభానికి ముందు ఏజెంట్లకు పోలింగ్ నియమాలపై వివరించాలని, పోలింగ్ ప్రారంభించ డానికి 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ నిర్వహించు విధానంపై వివరించాలన్నారు. మాక్ పోలింగ్ లో 50 కి తక్కువ కాకుండా ఓట్లు వేయాలని, వేసిన ఓట్లు వివిపాట్ లోని స్లిప్పులతో సరిచూసిన తదుపరి ఈవీఎం యంత్రాన్ని క్లియర్ చేసి అనంతరం నిర్దేశిత సమయంలోనే పోలింగ్ ప్రక్రియ ప్రారంభించాలని సూచించారు. బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వి.వి.ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడంపై అవగాహన ఉండాలన్నారు. పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై పిఓలు, ఎపిఓలు అవగాహన కొరకు హ్యాండ్ బుక్ (కరదీపి) అందచేస్తున్నామని క్షుణ్ణంగా ప్రతి అంశాన్ని చదవాలని పేర్కొన్నారు. బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతం, ఓటర్ల వివరాలు తెలిపే నోటీసు బోర్డులు, ఫారం 7 లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాని పోలింగ్ స్టేషన్ బయట ఏర్పాటు చేయాలన్నారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్ లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ జగదీశ్వర్ రెడ్డి, తాసిల్దార్లు నర్సాపూర్ కమలాద్రి, శివంపేట తాసిల్దార్ శ్రీనివాస్ కౌడిపల్లి ఆంజనేయులు కొల్చారం గఫర్, మాస్టర్ ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌ను కలిసిన మాజీ ఎంపీపీ మోహన్

**ప్రజాపక్షం/గజ్వేల్ :** సీఎం రేవంత్ రెడ్డిని గురువారం సాయంత్రం వర్గల్ మాజీ ఎంపీపీ బాగన్నోళ్ల మోహన్ కలిసి గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న పరిస్థితులను దృష్టికి తెచ్చారు. అయితే అందరూ కలిసికట్టుగా గ్రూపులు, వర్గాలకు అవకాశం లేకుండా పార్లమెంటు ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించినట్లు మాజీ ఎంపీపీ మోహన్ స్పష్టం చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు అట్ల సందీప్ రెడ్డి, నాయకులు పొన్నాల నర్సారెడ్డి సీఎంను కలిసిన వారిలో ఉన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఆరోగ్యశాఖ మంత్రి

**ప్రజాపక్షం/రేగోడు :** రేగోడు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా గురువారం రేగోడు మండలంలోని గజ్వాడ గ్రామంలో జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కాగా రేగోడులో జరిగిన పట్లోళ్ల మహేష్, శిరీషల వ్యవహానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## అమ్మ దీవెన... మన అందరిపై ఉండాలి

మాజీ మంత్రి హరీష్‌రావు



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట పట్టణంలోని హనుమాన్ నగర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ పెద్దమ్మ దేవాలయంలో జరిగిన ప్రతిష్ఠ కార్యక్రమంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎంఎల్ఏ హరీష్‌రావు పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు నిర్వాహకులు హరీష్‌రావును సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలోనే ఆలయ నిర్మాణం కోరకు స్థలాన్ని కేటాయించి, రూ. 32 లక్షలు దేవాలయ నిర్మాణం కోసం నిధులు మంజూరి చేశామని చెప్పారు. ఆలయం అద్భుతంగా నిర్మించారు అని, అమ్మవారి మహిమ ఉందని ముదిరాజ్ లు కొలిచే దైవంగా, ఇష్ట దైవం పెద్దమ్మ అని అన్నారు. అమ్మ దయ,దీవెనతో అందరం సుఖసంతోషాలతో ఉండాలని, సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.

## ఎన్నికల ప్రక్రియలో సెక్టర్ అధికారుల పాత్ర కీలకమైంది

జిల్లా ఎన్నికల అధికారి మనుచౌదరి




**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** ఎన్నికల ప్రక్రియలో సెక్టర్ అధికారుల పాత్ర కీలకమైందని జిల్లా ఎన్నికల అధికారి మనుచౌదరి అన్నారు. లోకసభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్నికల విధులు నిర్వహించే సెక్టర్ అధికారులకు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పోలింగ్ స్టేషన్లలో రూట్ మ్యాప్ తయారు చేసుకోవాలన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ స్టేషన్లలో అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. ఓటింగ్ ప్రక్రియ చేపట్టటప్పుడు అయా బిఎల్ఓల సహాయం తీసుకోవాలన్నారు. ఈవిఎం మిషన్లో డిస్ట్రిబ్యూషన్ నుండి పోలింగ్ ప్రకియ ముగిసి కౌంటింగ్ కేంద్రాల్లో స్ట్రాంగ్ రూంలో భద్రపరిచే వరకు మీదే బాధ్యత అన్నారు. పోలింగ్ డే రోజు మాక్‌పోల్ ప్రక్రియ, ఈవిఎం మిషన్లు మొరాయిస్తే అతి త్వరగా మార్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈసిఐ గైడెన్స్ ఉన్న అంశాలను జాగ్రత్తగా చదివి వాటి ప్రకారం పోలింగ్ ప్రక్రియ నడిచేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సెక్టర్ అధికారులు ఈవిఎం మిషన్ బ్యాలెట్ యూనిట్ కంట్రోల్ యూనిట్ వివి ప్యాడ్స్ అనుసంధానం నుండి పూర్తిగా క్లోజ్ చేసేవరకు ప్రతి విషయంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. అందరి అధికారుల సమన్వయంతో ఎన్నికల విధులను సక్రమంగా విజయవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఆర్డీఓ బన్సిలాల్ పాల్గొన్నారు.

## పల్లాను బర్తరఫ్ చేయాలి...



అంబేద్కర్ విగ్రహం ముందు కాంగ్రెస్ నిరసన

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** జనగామ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నివాసానికి వంద మీటర్ల దూరంలో ఇంటిని కిరాయికి తీసుకొని పోన్లు ట్యాంప్ చేసి అక్రమంగా గెలుపొందిన పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై విచారణ చేపట్టి బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం జనగామలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపిన అనంతరం టిపిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి మేడ శ్రీనివాస్ మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో పల్లా రాజేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పోన్ ట్యాప్ చేశాడన్నారు. నెల రోజుల్లోనే 24 నుండి 30వేలకు పైగా దొంగ ఓట్లు చేర్పించి, వందల కోట్ల రూపాయల డబ్బులు వెదజల్లి అక్రమంగా గెలిచాడన్నారు. ఎన్నికల సందర్భంగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడిన పోన్ పరిశీలిస్తే ఎలా ట్యాంప్ చేశాడని అర్థం అవుతుందన్నారు. కాంగ్రెస్ నాయకులను ప్రలోభాలకు గురి చేయడంతో పాటు ప్రజల్ని నమ్మించి మోసం చేశాడన్నారు. ప్రభుత్వం వెంటనే పల్లాపై విచారణ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సర్వల నర్సింగరావు, జనగామ పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర, క్రిష్టస్వామి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, జనగామ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, పిసిసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, కాగితాపురం మహేందర్‌రెడ్డి, ధర్మ గోవర్ధన్ రెడ్డి, రంగరాజు ప్రవీన్‌కుమార్, చెంచారపు కరుణాకర్ రెడ్డి, సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, నూకల బాల్‌రెడ్డి, కౌన్సిలర్లు జక్కుల అనిత, గాదెపాక రాంచందర్ పాల్గొన్నారు.

## ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బిజేపీ, బిఆర్ఎస్ చీకటి ఒప్పందం



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** లోకసభ ఎన్నికల్లో లబ్ది పొందేందుకు బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు చీకటి ఒప్పందం చేసుకున్నాయని కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి భర్త సహదేవ్ అన్నారు. గురువారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సహదేవ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి పదేళ్ల అధికారం ఇస్తే రాష్ట్ర ప్రజలకు ఒరగబెట్టింది ఏమిలేదని కేవలం కల్వకుంట్ల కుటుంబం మాత్రమే పదేళ్లలో లబ్ది పొంది, ప్రజాధనాన్ని దోచుకుందని ఆరోపణలు గుప్పించారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కేసీఆర్ పూర్తిగా అవినీతి,అక్రమాలకు పాల్పడి ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని అన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు అధికారం కోల్పోగానే మతిభ్రమించి మాట్లాడుతూ వంద రోజుల కాంగ్రెస్ ప్రజా పాలనపై ఆరోపణలు చేయడం వారి అధికార దాహానికి నిదర్శనం అన్నారు.

## వాటర్ ప్లాంట్ ఏర్పాటు



**ప్రజాపక్షం/తరిగొప్పుల :** గ్రామస్థులందరు స్వచ్ఛమైన నీటిని తాగాలనే ఉద్దేశ్యంతో అక్కరాజుపల్లి గ్రామంలో రెయిన్బో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాల వికాస వాటర్ ప్లాంట్ గది నిర్మాణం, కొత్త ప్లాంట్ ఏర్పాటుచేయడం జరిగిందని యూత్ అధ్యక్షుడు అంకం రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలవికాస సహాయంతో ప్లాంట్ ఏర్పాటుచేయడం జరిగిందని ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలవికాస సీనియర్ మేనేజర్ కందుల ప్రతాప్‌రెడ్డి, రెయిన్బో యూత్ ఉపాధ్యక్షుడు జొన్న గోని రవీందర్, మాజీ సర్పంచ్ వీరేందర్, నర్సింహులు, ఆనందం, బాల వికాస కమిటి ఉపాధ్యక్షులు కందారపు సంపత్, సభ్యులు కేశం రమేష్, విద్యాసాగర్, తాటి శ్రీనివాస్, భోగం అనూప్, హరి ప్రసాద్, రాజ్‌కుమార్, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ రక్షణ యాత్రకు స్వాగతం పలికిన శాసనసభ్యులు



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** వర్ధన్నపేట మండల కేంద్రంలో మాల మహానాడు ఆధ్వర్యంలో రాజ్యాంగ రక్షణ యాత్ర పేరుతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అల్లంపూర్ నుండి ప్రారంభమైన యాత్ర తెలంగాణ జిల్లాల మీదుగా గురువారం రోజున వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చేరుకున్న యాత్రకు సంఘీభావంగా వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు స్వాగతం పలికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ముందుకు నడుచుకుంటూ వెళ్తూ జై భీమ్ నినాదాలు ఇచ్చుకుంటూ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి తెలంగాణ పౌరులంతా కంకణ బద్ధులై రాజ్యాంగ రక్షకులుగా అంబేద్కర్ వారసులుగా ఉండి తన సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు ఉపాధ్యక్షుడు మన్నే బాబురావు, రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, చందర్, మన్నే హరీష్, తదితర మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ముసుగు వేసిన అధికారిని సస్పెండ్ చేయాలి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** జనగామలోని ఆర్అండ్‌బి అతిధిగృహం వద్ద బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ముసుగు వేసిన అధికారిని సస్పెండ్ చేయాలని కరెన్సీ నోటుపై అంబేద్కర్ పోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు జెరిపోతుల పరశురామ్ డిమాండ్ చేశారు. గురువారం బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం ముసుగు తొలగించి నిరసన తెలిపారు. ఎన్నికల కోడ్ ఉంటే రాష్ట్రంలో ఉన్న అన్ని విగ్రహాలకు ముసుగు వేయాలి తప్ప బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ముసుగు వేయడం సరియైంది కాదన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు పక్క జిల్లా సిద్దిపేటలో ఉన్న విగ్రహాలకు ముసుగు వేయకుండా జనగామలోనే ఎందుకు వేశారని ప్రశ్నించారు. విగ్రహం ఏర్పాటు చేసినప్పటి నుండి అనేక సార్లు ఎన్నికలు వచ్చాయని అప్పుడు ముసుగు వేయని అధికారులు ఇప్పుడు ఎందుకు వేశారన్నారు. మహనీయుల జయంతులను మరుస్తున్న పాలకులు వారి విగ్రహాలకు ముసుగులు వేసే ఊరుకునేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో కరెన్సీ నోటుపై అంబేద్కర్ పోటో సాధన సమితి నాయకులు నీలం భాస్కర్, దళిత, బహుజన సంఘాల నాయకులు జి కృష్ణ, వజ్జ పరషురాములు, బత్తిని సతీష్, బత్తిని నిఖిల్ ఇస్తారి, బిక్కునాయక్, పిడుగు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.